క్లుప్తంగా

విశ్వబ్రాహ్మణ సంఘ కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గం

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని నాయిడివాడ కాలనీ విశ్వబ్రాహ్మణ సంఘ ఎన్నికలు స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడిగా వర్క పురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పా లాస భరత్‌కుమార్, కోశాధికారిగా సింహరాజు సాగర్, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి నాగాచారి తెలిపారు. ఆ సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరమణ, బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలో కనపర్తి విష్ణుష్, ఇనుగుర్తి శంకరయ్య, ప్రకాష్, అశోక్ పాల్గొన్నారు.

మహిళకు చేయూత

ఖానాపూర్: పట్టణానికి చెందిన నిరుపేద మహిళ మణెమ్మకు ఆదివారం ఆర్యవైశ్య వారధి ట్రస్ట్ ఆధ్వర్యంలో నెలరోజులకు సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అండగా నిలిచేందుకు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

లక్ష్మణచాంద: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని పీచర గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పీచరలో మూగ రాకేశ్ అనే యువ రైతు గేదె ఆదివారం గ్రామ శివారులోకి మేతకు వెళ్లింది. మేత మేస్తుండగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ రూ.50వేలు ఉంటుందని.. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు.

ఆలయం నిర్మించాలని వినతి



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సారంగపూర్: మండలంలోని స్వర్ణ ప్రాజెక్టులో గంగమ్మతల్లి ఆలయం నిర్మించాలని కోరుతూ కౌట్ల(బి) గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మంత్రిని తన నివాసంలో కలిశారు. ప్రభుత్వం బీసీలకు అందిస్తున్న రుణాలను తమకు కూడా వర్తింపజేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. కౌట్ల(బి) పీఏసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, సంఘం సభ్యులు ఉన్నారు.

సాగు పనులు షురూ



ముధోల్‌లో విత్తుతున్న రైతులు


ముధోల్: తొలకరి వర్షం పలకరించడంతో వాతావరణం చల్లబడింది. దీంతో రైతులు సాగు పనుల్లో బిజీ అయిపోయారు. ఆదివారం ముధోల్ మండలంలో పలువురు రైతులు తమ చేన్లలో విత్తనాలు విత్తుకున్నారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	60
వంకాయ	40
బెండకాయ	60
పచ్చిమిర్చి	100
కాకరకాయ	70
బీరకాయ	60
క్యారెట్	120
గోరుచిక్కుడు	50
కొత్తిమీర	120
అల్లం	200
ఎల్లిగడ్డ	140
ఉల్లిగడ్డ	30
ఆలుగడ్డ	20

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : అస్విన్స్
నారాయణ : ఆదిపురుష్

ఊరూరా బోనాల పండుగ

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ. ఏటా ఆషాఢమాసం వచ్చిందంటే పల్లెల్లో గ్రామ దేవతలకు బోనం వండి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ. తమను సల్లంగా చూసి, పాడి పంటలను రక్షించాలని గ్రామాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఆదివారం సైతం ప్రతి ఇంటి నుంచి బోనం ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

ముధోల్: మండలంలోని కారేగాం గ్రామంలో ఆదివారం గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. బోనాలు ఎత్తుకొని ఆలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించారు.

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని నాయుడువాడలో కాలనీవాసులు నల్ల మేకల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

లక్ష్మణచాంద: మండలంలోని ధర్మారం మహాపోచమ్మ ఆలయం వద్దకు వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

దస్తురాబాద్: మండల కేంద్రంతోపాటు ఆకొండపేటలో ఆదివారం గ్రామదేవతలకు పూజలు చేశారు. దస్తురాబాద్‌లో పోచమ్మ ఆలయానికి బోనాలతో వెళ్లి నైవేద్యం సమర్పించారు.

ఖానాపూర్: మండలంలోని బీర్నంది పంచాయతీ పరిధిలో ఉన్న రంగపేటలో ఆదివారం పెద్దపండుగ ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు పూజలు చేశారు.



ముధోల్ మండలం కారేగాంలో బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు

ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో పెద్దమ్మతల్లికి బోనాల పండుగ నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని జామ్, సారంగాపూర్, ధని, మలక్‌చించోలి, స్వర్ణ, కౌట్ల(బి), బీరవెల్లి, తదితర గ్రామాల్లో గ్రామదేవతలకు పూజలు చేశారు. ఈసందర్భంగా తమ పూర్వీకులైన తాత–అయి విగ్రహాలను మట్టితో తయారు చేసి ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు.

కుంటాల: మండలంలోని కల్లూరులో మైసమ్మ పండుగ నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు.

వర్షం కురువాలని పూజలు

లోకేశ్వరం: మండలంలోని వట్టోలి, ధర్మోర, పంచగుడి, గొడిసెర తదితర గ్రామాల్లో ఆదివారం వర్షాలు కురువాలని ఆరెల్లి మైసమ్మ పండుగ నిర్వహించారు. ముత్యాలమ్మ, మహాలక్ష్మి మందిరం వద్దకు గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. సమీపంలోని గోదావరి జలం తీసుకొచ్చి గ్రామ దేవతలకు అభిషేకం నిర్వహించారు. వైస్ ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి, సర్పంచులు ఎల్లన్న, శారద, సౌజన్య తదితరులు ఉన్నారు.



దస్తురాబాద్‌లో పోచమ్మ ఆలయం వద్ద..



సారంగపూర్: జామ్‌లో..



ఖానాపూర్: మస్కాపూర్‌లో బోనాలతో భక్తులు

ఎమ్మెల్సీ దిష్టిబొమ్మ దహనం

ఖానాపూర్: పట్టణంలోని తెలంగాణతల్లి చౌరస్తాలో హుజూరాబాద్ బీఆర్‌ఎస్ నాయకుడు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం ముదిరాజ్‌ల సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా దిష్టిబొమ్మకు చెప్పులమాల వేసి నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లపై ఎమ్మెల్సీ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎమ్మెల్సీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జక్కుల నాగరాజు, కీర్తి రవీందర్, పంబాల భీమేశ్వర్, నరేశ్, మురళి, భీమరాజు, మల్లేశ్, వెంకటేశ్, బుచ్చన్న, మనోజ్, శశి, రవీందర్, శేఖర్, స్వామి ఉన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

భీమన్న ఆలయంలో పూజలు



పుస్పూర్‌లో



కుంటాలలో ఆలయం వద్ద భక్తుల పూజలు

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్‌లో నాయక్‌పోడ్ సంఘం సభ్యులు భీమన్న పండుగ నిర్వహించారు. ప్రతిమలను ఊరేగించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని వాలేగాం గ్రామంలో ఆదివారం భీమన్న పండుగ ఘనంగా నిర్వహించారు. డప్పువాయిద్యాలతో భక్తులు ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు కురిసి పంటలు పండాలని పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పోతన్న, సతీశ్, గోపాల్ తదితరులు ఉన్నారు.

కుంటాల: కుంటాలలో ముదిరాజ్, నాయక్‌పోడ్ సంఘాల ఆధ్వర్యంలో భీమన్న పండుగ నిర్వహించారు. పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

మున్నూరుకాపు సంఘం కార్యవర్గం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని సోఫినగర్‌లో మున్నూరు కాపు మిత్రమండలి జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు పూదరి జనార్దన్, తోట నరేంద్రబాబు, జుట్టు గజేందర్, కూడాల రవి తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా పుప్పాల రమేష్, ఉపాధ్యక్షులుగా ఎస్పీ రాజు, గండ్రత్ రమేశ్, ప్రధాన కార్యదర్శిగా కొబ్బయి శంకర్, కార్యదర్శులుగా ఆదుముల చక్రపాణి, కూన చంద్రకాంత్, కోశాధికారిగా అయిటి రమేశ్ ఎన్నికయ్యారు.

బ్రహ్మపురి కాలనీలో..

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురి కాలనీలో శ్రీ శివ మున్నూరుకాపు సంఘం ఎన్నిక ఆదివారం నిర్వహించారు. సంఘం కాలనీ అధ్యక్షుడిగా మిరియాల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా జాప నారాయణ, ప్రధాన కార్యదర్శిగా జాప రఘునాథ్ సభ్యులను ఎన్నుకున్నారు.

బంగల్‌పేట్ కాలనీలో..

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ కాలనీ మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ గౌరవ అధ్యక్షుడిగా ఆదుమూల పద్మాకర్, అధ్యక్షుడిగా తోట నర్సయ్య, ఉపాధ్యక్షులుగా కాళ్ల పోశెట్టి, దార్గుల మహేశ్, మినుముల సంజీవ్, గొండ పోశెట్టి, కార్యదర్శిగా కాళ్ల సంతోష్, కోశాధికారులుగా పానకంటి భూమేశ్, లక్కాకుల నందు, జాయింట్ సెక్రెటరీలుగా సురేందర్, ఒడ్నం గజ్జారం, లీగల్ అడ్వయిజర్‌గా లక్కాకుల తుకారంను ఎన్నుకున్నారు.

'రైతులను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్'

కడెం: రైతుబంధు పేరిట భూస్వాములకు లబ్ధి చేకూర్చి.. చిన్న, సన్నకారు రైతుల్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఉట్నూర్ జెడ్పీటీసీ రాథోడ్ చారులత అన్నారు. ఆదివారం మండలంలోని కల్లెడ గ్రామంలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత విద్యుత్, రుణమాఫీ, పంట నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం రైతు డిక్లరేషన్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సతీశ్‌రెడ్డి, రమేశ్, రహీం తదితరులు ఉన్నారు.



కరపత్రాలతో జెడ్పీటీసీ చారులత, తదితరులు

కేంద్ర పథకాలపై అవగాహన

భైంసాటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఆదివారం పట్టణంలో ఇంటింటికీ వివరించారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా తొమ్మిదేళ్ల పాలనలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలపై కరపత్రాలు, బుక్‌లెట్లతో ప్రచారం చేశారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు మల్లేశ్వర్, పోశెట్టి, నాగనాథ్, రమేశ్, సంపత్, బాలాజీ తదితరులున్నారు.

భైంసారూరల్: మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండలంలోని హజ్గుల్ గ్రామంలో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీజేపీ నాయకులు రామారావుపటేల్ పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాశ్‌పటేల్, మిర్జాపూర్ ఎంపీటీసీ రజాక్, దత్తురాంపటేల్, శివాజీ, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై శక్తి కేంద్ర ఇన్‌చార్జి, సోషల్ మీడియా కన్వీనర్ సాయి సూర్యవంశీ అవగాహన కల్పించారు. సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రీధర్, లక్ష్మణ్‌పటేల్, నారాయణ, పండరి పాల్గొన్నారు.



భైంసాలో పథకాలు వివరిస్తున్న నాయకులు

పథకాలకు మద్దతు తెలిపేందుకు మిస్డ్‌కాల్ ఇవ్వాలి

ఖానాపూర్: ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల ఏళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలకు మద్దతు తెలిపేందుకు ప్రజలు 90909 02024 నెంబర్‌కు మిస్ట్ కాల్ ఇవ్వాలని బీజేపీ నాయకురాలు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. ఆదివారం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో బూత్ అధ్యక్షుడు సాయికుమార్‌తో కలిసి ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. సుధాకర్, ప్రశాంత్, సాయికిరణ్, శేఖర్, గోపాల్‌రెడ్డి, నరేందర్, మనోహర్ తదితరులు ఉన్నారు.



ఖానాపూర్‌లో పథకాలు వివరిస్తున్న జానుబాయి

పెంబి: తొమ్మిదేళ్ల బీజేపీ పాలనను మండల కేంద్రంతోపాటు మందపల్లిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి ఆధ్వర్యంలో 196, 197, 200, 202, 206 బూత్ నంబర్లలో ఇంటింటికి వెళ్లి వివరించారు. పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు సదాశివ్, ప్రధాన కార్యదర్శి రాజు, శేఖర్, శ్రీకాంత్, సాంబశివ్, సుభాష్, అశోక్, గోపాల్‌రెడ్డి, సాయిప్రకాశ్ తదితరులు ఉన్నారు.

కస్తూర్బాలో నో చికెన్

- మెనూ పాటించని సిబ్బంది
- ఆదివారం చికెన్‌కు బదులు ఆలుకర్రీ వడ్డించిన వైనం

కుభీర్: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదు. ఆదివారం చికెన్ అందించాల్సి ఉన్నా.. అన్నం, పప్పు, ఆలుకర్రీ పెట్టారని విద్యార్థులు వాపోయారు. ఓ వ్యక్తి తన కూతురుకు భోజనం తీసుకురాగా.. తాము ఇక్కడ చికెన్ పెడుతున్నామని.. మీరెందుకు భోజనం తెచ్చారని సిబ్బంది ప్రశ్నించారు. తీరా విద్యార్థులను అడిగితే మాత్రం తమకు చికెన్ పెట్టలేదని వాపోయారు. ఇది తెలిసి కస్తూర్బాలోనికి వెళ్లేందుకు యత్నిస్తే సిబ్బంది విలేకరులను అడ్డుకున్నారు. ఫోన్‌లో ఎస్‌వో శ్రీవాణిని వివరణ కోరగా పైనుంచి సరఫరా కాలేదు అందుకే చికెన్ పెట్టలేదని పేర్కొన్నారు. మెను చార్ట్ వాట్సాప్‌కు పంపాలని కోరినా.. తర్వాత పంపిస్తానని సమాధానమిచ్చింది.

ఈ విషయమై సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీదేవిని వివరణ కోరగా తాను ఏజెన్సీ వారితో మాట్లాడానని.. గుడ్లు సరఫరా చేశారు. కాని చికెన్ అందించలేదని తెలిపారు. ఆదివారం రాత్రికి లేదా సోమవారం చికెన్ పెట్టిస్తానని అధికారి పేర్కొన్నారు. ఆదివారం పాఠశాలలో 200 విద్యార్థినులకు గాను 130 మంది ఉన్నారు.



కుభీర్‌లోని కస్తూర్బా బాలికల విద్యాలయం

ఎస్సీ హాస్టల్‌లో వెలుగని పొయ్యి..

జూన్ 12న బడులు తెరుచుకున్నా.. కుభీర్ ఎస్సీ హాస్టల్‌లో ఇప్పటివరకు వంట చేయడం ప్రారంభించలేదు. ఈ హాస్టల్‌లో సుమారు 40 మంది వరకు పిల్లలు ఉంటారు. ఆదివారం కూడా హాస్టల్ మూసి ఉంది. ఈ విషయమై వార్డెన్ నగేష్‌ను వివరణ కోరగా.. హాస్టల్‌లోకి పిల్లలు రాకపోవడంతోనే వంట చేయడం లేదని సమాధానమిచ్చారు.

భూమిపూజలో జిల్లా నేతలు

నిర్మల్‌టౌన్: హైదరాబాద్‌లోని కోకాపేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవ భవన భూమి పూజ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను జిల్లాకు చెందిన తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఇందులో జిల్లా నాయకులు నారాయణగౌడ్, రాజాగౌడ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు గౌడ సంఘం నాయకులు



ముధోల్ నుంచి వెళ్తున్న నాయకులు

ముధోల్: హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో ఆదివారం గౌడ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు ముధోల్ నుంచి గౌడ సంఘం నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

లక్ష్మణచాంద: మండలంలోని ధర్మారంలో పలు అభివృద్ధి పనులకు డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఆదివారం జిల్లా పరిషత్ నిధులు రూ.లక్షా యాభై వేలతో మినీవాటర్ ట్యాంక్, రూ.రెండు లక్షలతో చేపట్టే మూత్రశాలల నిర్మాణానికి ఆయన నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ మహాపోచమ్మ ఆలయం వద్ద షెడ్డు నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరయ్యాయని అన్నారు. కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, ధర్మన్న, క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. గుంత.. ప్రయాణానికి చింత



తానూరు: తానూరు నుంచి భైంసా వెళ్లే మార్గంలో మండలంలోని డాంగపల్లి సమీపంలో డబుల్ రోడ్డుపై గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. రాత్రి గుంత తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చి వేయించి.. సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: కొండయ్య, ఆర్‌అండ్‌బీ డీఈ, **ఫోన్:** 96663 31486

పొద్దంతా వెలుగులే..



మహలింగిలో..



భోసి గ్రామంలో..



దౌలతాబాద్‌లో..

అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా కారణంగా విద్యుత్ వృథా అవుతోంది. మండలంలోని మహలింగి, భోసి, ఖర్బాలా, దౌలతాబాద్, ఝరి(బి) గ్రామాల్లో వీధి దీపాలు రోజంతా వెలుగుతూనే ఉన్నాయి. వీధిదీపాలకు ఆనాఫ్ పరికరాలు ఏర్పాటు చేయకపోవడంతో పట్టపగలు కూడా వెలుగుతున్నాయి. దీంతో లోఓల్టేజీ సమస్య ఏర్పడుతుందని.. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి వీధి దీపాలకు ఆనాఫ్ పరికరాలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. - తానూరు

చెక్కు అందజేత

నర్సాపూర్(జి): మండలంలోని రాంపూర్ కు చెందిన అప్పాల గంగవ్వకు రూ.లక్షా 25వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. ఆదివారం ఆమె భర్త బక్కన్నకు మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చెక్కు అందజేశారు. నారాయణ, నవీన్, బీఆర్‌ఎస్ నాయకులు చిన్నోల్ల ప్రవీణ్ పాల్గొన్నారు.